1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 260 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 25 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 260 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 25 July 2025 PAGES : 8 PRICE : 3/-




## అక్టోబర్ 2 నాటికి ఏపీలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

అక్టోబర్ 2 నాటికి ఏపీలో లెగసీ వేస్ట్ (గతంలో పేరుకుపోయిన వ్యర్థాలు) పూర్తిగా తొలగిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మచిలీపట్నంలో లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు. చెత్త బయో మైనింగ్‌పై మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటివరకు 72 లక్షల టన్నుల చెత్త తొలగించినట్లు చెప్పారు. మరో 13 లక్షల టన్నులు మిగిలి ఉందని పేర్కొన్నారు. -మిగతా 4లో

## సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ ఏపీ మంత్రి కందుల దుర్గేష్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలకు ప్రజల మద్దతు లేకపోయినా అవాకులు చవాకులు పేలడం ఎంతవరకు -మిగతా 4లో

## అంతరిక్షంలో సుదూర తీరాలను శోధిద్దాం



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 24)

మానవాళి భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేసేందుకు అంతరిక్షంలో సుదూర తీరాలను శోధించేందుకు సిద్ధం కావాలని శాస్త్రవేత్తలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టనున్న అంతరిక్ష మిషన్ల కోసం పెద్ద ఎత్తున వ్యోమగాములను సిద్ధం చేస్తున్నామని, యువత ఇందులో భాగం కావాలని సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఆయన శనివారం దేశవ్యాప్తంగా ఉన్న అంతరిక్ష శాస్త్రవేత్తలు, విద్యార్థులు, విధానకర్తలనుద్దేశించి వీడియో మాధ్యమంద్వారా ప్రసంగించారు. 'మనం చంద్రుడు, అంగారకుడిని చేరుకున్నాం. ఇప్పుడు అనేక రహస్యాలు దాగున్న రోదసిలోని సుదూర తీరాలపై పరిశోధనలు చేయాల్సి ఉంది. దానివల్ల భవిష్యత్తు తరాలకు మరిన్ని వెలుగులు ప్రసాదించే అవకాశం దక్కుతుంది. అంతరిక్ష రంగంలో ఒకదాని తర్వాత మరో విజయం మనకు, మన శాస్త్రవేత్తలకు ఆనవాయితీగా మారిపోయింది. ఏ సరిహద్దూ చివరిది కాదని మనకు విశ్వం చెబుతోంది' అని మోదీ పేర్కొన్నారు. 2040లో భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో ఏడాదికి 50 రాకెట్లను ప్రయోగించే స్థితికి మనం చేరుకోగలమా అని అంతరిక్ష శాస్త్రవేత్తలను ఆయన ప్రశ్నించారు. శాస్త్రవేత్తలు చేస్తున్న కృషితో త్వరలో గగన్‌యాన్ మిషన్‌ను -మిగతా 4లో

# ఎరువుల ధరలు పెంచి అమ్మితే కఠిన చర్యలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఎరువుల లభ్యత, సరఫరాపై సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్, డీజీపీ, వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులతో సమీక్షించారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత, సరఫరా వివరాలపై ఆరా తీశారు. విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. యూరియా, ఎరువుల స్టాక్ చెకింగ్ చేపట్టాలని స్పష్టం చేశారు.

ఎరువుల ధరలు పెంచి అమ్మిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎంతమేర ఎరువులు సరఫరా జరుగుతుందో అధికారులు వివరించారు. ప్రైవేటు డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్‌ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలన్నారు.

## పోలవరం ముంచింది జగన్... పూర్తి చేస్తోంది చంద్రబాబు

### పోలవరంపై చంద్రబాబుకు సవాల్ విసిరిన అంబటి రాంబాబు
### దీటుగా బదులిచ్చిన మంత్రి అనగాని సత్యప్రసాద్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చకు రావాలంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు విసిరిన సవాల్‌పై రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రాజెక్టును పూర్తిగా గాలికొదిలేసిన వైసీపీ నేతలు ఇప్పుడు సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టును ముంచింది జగన్ అయితే, దాన్ని పూర్తి చేసే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని ఆయన స్పష్టం చేశారు.



మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్టును వరదల్లో ముంచి, రివర్స్ టెండరింగ్ అనే పేరుతో డయాఫ్రం వాల్‌ను పూర్తిగా -మిగతా 4లో

## బాలయ్య సినీ ప్రయాణం.. దేశ చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సినీ ప్రయాణం.. దేశ చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (గోల్డ్ ఎడిషన్)లో బాలయ్య స్థానం సంపాదించిన నేపథ్యంలో సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేస్తూ అభినందనలు తెలిపారు. "సినిమా పట్ల ఉన్న అంకితభావం వల్లే ఆయనకు ఈ గుర్తింపు లభించింది. చరిత్రాత్మక మైలురాయిని సొంతం చేసుకున్న బాలయ్యకు అభినందనలు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

మరోవైపు మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు కూడా బాలకృష్ణకు అభినందనలు తెలిపారు. "సినీ రంగంలో 50 ఏళ్ల ప్రయాణం పూర్తిచేసుకున్నందుకు బాల మావయ్యకు అభినందనలు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఆయన స్థానం సంపాదించడం మా కుటుంబానికి, తెలుగు సినిమాను ఆరాధించే ప్రతి ఒక్కరికీ గర్వకారణం" అని లోకేశ్ పేర్కొన్నారు. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, అనగాని సత్యప్రసాద్ తదితరులు బాలయ్యకు అభినందనలు తెలిపారు. యావత్ తెలుగు జాతికి ఇది గర్వకారణంగా వారు అభివర్ణించారు. బాలకృష్ణ 50 ఏళ్లుగా సినిమాల్లో నటిస్తూ విలక్షణ పాత్రలతో కోట్లాది మంది మనసులు గెలుసుకున్నారని ప్రశంసించారు.



## గగన్‌యాన్ మిషన్.. ఎయిర్ డ్రాప్ టెస్ట్ విజయవంతం



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 24)

భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ అంతరిక్ష ప్రాజెక్టులో ఇస్రో మరో ముందడుగు వేసింది. క్రూ మాడ్యూల్‌కు సంబంధించిన తొలి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్టును విజయవంతంగా నిర్వహించింది. వాయుసేన, నౌకాదళం, డీఆర్డీవో, కోస్ట్‌గార్డ్‌ల సంయుక్త సహకారంతో ఈ పరీక్షలు చేపట్టింది. ఈ ప్రయోగంలో భాగంగా మాడ్యూల్ నమూనాను హెలికాప్టర్ సాయంతో నింగిలోకి తీసుకెళ్లి.. కిందికి జారవిడిచారు. పారాచూట్ల సాయంతో ఆ మాడ్యూల్ వేగాన్ని తగ్గించుకుంటూ. సముద్ర జలాల్లో సురక్షితంగా దిగింది. మానవసహిత అంతరిక్ష ప్రయోగాల సమయంలో వ్యోమగాములు భూమికి సురక్షితంగా తిరిగి వచ్చేందుకు దీన్ని ఉపయోగిస్తారు. మాడ్యూల్ భూవాతావరణంలోకి ప్రవేశించిన అనంతరం దాని వేగ నియంత్రణ, ల్యాండింగ్ విషయంలో -మిగతా 4లో

## చట్టసభలు.. ప్రజా సమస్యలపై చర్చించడానికే గానీ.. రాజకీయ లబ్ధికి కాదు: అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 24)

చట్ట సభలు.. ప్రజాసమస్యలపై చర్చలు జరపడానికే గానీ.. రాజకీయ లబ్ధి పొందేలా వ్యవహరించడానికి కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. దిల్లీలో జరుగుతున్న 'ఆల్ ఇండియా స్పీకర్స్ సమావేశం'లో కేంద్రమంత్రి పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో జరిగే చర్చలు దేశాభివృద్ధిని ప్రభావితం చేస్తాయని చెప్పారు. "చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలు విపక్షాల కారణంగా సజావుగా జరగలేదు. -మిగతా 4లో

## ఈ నెల 28 నుంచి 30వరకు జనసేన విస్తృతస్థాయి భేటీలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

ఈ నెల 28 నుంచి 30 వరకు విశాఖలో విస్తృతస్థాయి భేటీ నిర్వహించనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జనసేన ఎమ్మెల్యేలతో కలిసి విశాఖలో ఆయన 'సేనతో సేనాని' కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని చెప్పారు. ఈ నెల 28న జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. " ఈ నెల 29న పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా చర్చిస్తాం. పర్యావరణం, రక్షిత మంచినీటి పథకం, ఉపాధి కల్పన, ఏడాది నుంచి అందించిన సుపరిపాలనపై చర్చిస్తాం. ఈ నెల 30న జనసేన మహాసభలో పవన్ కల్యాణ్ పాల్గొంటారు" అని నాదెండ్ల తెలిపారు.




## భారత్.. ట్రంప్‌ను సీరియస్‌గా తీసుకో.. నిక్కీహేలీ సూచన



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 24)

రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాన్ని భారత్ సీరియస్‌గా తీసుకోవాలని అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ సూచించారు. భారత్‌కు మంచి మిత్రురాలిగా ఆమెకు పేరున్న విషయం తెలిసిందే. న్యూదిల్లీ-వాషింగ్టన్ మధ్య తాజా విభేదాలను ఉద్దేశించి ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు.

"రష్యా నుంచి చమురు విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాలను భారత్ సీరియస్‌గా తీసుకోవాలి. దాని పరిష్కారం కోసం వీలైనంత త్వరగా శ్వేతసౌధంతో కలిసి పనిచేయాలి. దశాబ్దాలుగా రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న స్నేహం, విశ్వాసమే.. ప్రస్తుత ఒడుదొడుకులను దాటేందుకు బలమైన పునాదిగా ఉపయోగపడుతుంది. వాణిజ్యంలో, రష్యా చమురుపై అభిప్రాయభేదాలు వంటివి పరిష్కరించుకోవడానికి బలమైన చర్చలు, సంప్రదింపులు అవసరం. చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు న్యూదిల్లీలో -మిగతా 4లో

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సైక్లింగ్‌తో ఆరోగ్యం మెండు



ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
వ్యాయమ సాధనతో ఒత్తిడి దూరం
కాలుష్య నివారణకు సైక్లింగ్ ఎంతో అవసరం
పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత
పోలీస్ సిబ్బంది, ప్రజలు సైక్లింగ్ ను అలవాటుగా మార్చుకోవాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)
కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సండేస్ ఆన్‌సైకిల్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్ని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ, ఒక ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఒక కీలక అడుగు అభివర్ణించారు. మనిషి ఆరోగ్యం కేవలం వ్యక్తిగత ప్రయోజనం మాత్రమే కాదని, సమాజాన్ని, దేశాన్ని బలోపేతం చేసే శక్తిగా మారుతుందన్నారు. నేటి వేగవంతమైన జీవన శైలిలో ప్రతిరోజూ మనం ఎక్కువగా బైకులు మరియు కార్లలో ప్రయాణించడం ఒక అలవాటుగా మారిందని, ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తున్నప్పటికీ, శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అందులో భాగంగా సైక్లింగ్ సాధారణ ఆరోగ్యపరిరక్షణ కోసం ఒక సరళమైన, సురక్షితమైన మార్గమని, ఇది కేవలం శరీరానికి మేలు చేయడం మాత్రమే కాక, పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని, అందరూ ప్రజలు దీనిని తమ

4

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

## సూపర్ సిక్స్ పథకాలు సైకో పార్టీ మూర్ఖులకు కనిపించడం లేదు

### రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ధ్వజం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)
రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు సైకో పార్టీ మూర్ఖులకు కనిపించడం లేదని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వైకాపా నాయకులను విమర్శించారు. ఒంగోలులోని పీఏజే కన్వెన్షన్ హాలులో తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు..250 రూపాయల పింఛన్ పెంచడానికి సంవత్సర కాలం తీసుకున్న వాళ్లకు, సంవత్సర కాలంలో తాము అమలు చేసిన సూపర్ సిక్స్ కనిపించడం లేదనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటి వరకు ఆ పార్టీలో నాయకుడికి మతి సరిగా లేదనుకున్నా, అందులోని నాయకులకు కూడా మతి సరిగా లేదని తేలిపోయిందన్నారు. వారంతా మందులు వాడాల్సిన అవసరం ఉందనీ వ్యాఖ్యానించారు. తల్లినీ చెల్లిని ఇంట్లో నుండి బయటకు గెంటేసిన ప్రబుద్ధుడికి మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని జగన్ ను ఉద్దేశించి అన్నారు.కలియుగ దైవం ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి గురించి ఎవరైనా మాట్లాడితే అది పెద్ద పాపమని ఇంతకుముందు ఆయన గురించి మాట్లాడిన వారు కనపడకుండా పోయారని అన్నారు .. హిందువుల మనోభావాలను దెబ్బతీయటానికి భూమ కరుణాకర్ రెడ్డి అవాకులు చవాకులు మాట్లాడుతున్నాడని వాళ్లకైతే దేవస్థానాలు ఉండకూడదు. ప్రజలు క్షేమంగా ఉండకూడదు తిరుమల తిరుపతి దేవస్థానం వాళ్ళు చేసిన ఇక్కట్ల గురించి ఇప్పుడు బయటపడిందని వైసిపి వాళు ప్రజలదే కాదు రాజకీయ నాయకులు తిడతారు ఇప్పుడు దేవుడు కూడా వదలకుండా ఇబ్బంది చేస్తున్నారని అన్నారు..రాష్ట్రంలో హిందువులందరూ వారి మనోభావాలు దెబ్బ తినకుండా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ఆనందంగా బయటికి వస్తున్నారని ఆమె అన్నారు.




## టీడీపి అభ్యర్థులను గెలిపించే వారినే పార్లమెంటు కమిటీలకు ఎన్నుకోవాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపి అభ్యర్థులను గెలిపించే వారినే పార్లమెంటు కమిటీలకు ఎన్నుకోవాలని జిల్లా పరిశీలకురాలు, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కోరారు. ఒంగోలులోని పీఏజీ కన్వెన్షన్ హాలులో జరిగిన తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశంలో ఆమె వివిధ విభాగాల నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. కోటి మంది సభ్యత్వం కలిగిన పెద్ద కుటుంబం టీడీపి అన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ ఎన్నికలు చాలా కీలకమని, పార్టీ బలపరచిన అభ్యర్థులందరిని గెలిపించుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని, వారికి తగ్గట్టుగా మనం కూడా కష్టపడాలని ఉద్బోధించారు. అర్హులందరికీ సూపర్ సిక్స్ అమలు చేస్తుంటే, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, దానిని సమర్థవంతంగా తిప్పికొట్టాలని మంత్రి సంధ్యారాణి

4






పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కనపర్తి శ్రీనివాస్, ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, దర్శి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి, ఎర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ రాష్ట్ర మహాసభలు

అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ పి జె చంద్రశేఖర్
ఆహ్వాన సంఘం ఉపన్యాసం అందించిన అన్న నల్లూరి
మహాసభలను ప్రారంభించిన సిపిఐ కేంద్ర సమితి సభ్యురాలు కామ్రేడ్ వహీదా పర్వీన్
సోహార్ద సందేశం అందించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
ఉర్రూతలూగించిన ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు కళారూపాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)
సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఎస్‌జివి ఎస్ కళ్యాణ మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ నల్లూరి అంజయ్య ప్రాంగణంలో కామ్రేడ్ పూల సుబ్బయ్య సభ వేదికపై ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అధ్యక్షవర్గంగా జెవివి సత్యనారాయణమూర్తి, దుర్గ భవాని, కృష్ణ చైతన్య, జాఫర్, ఎం ఎల్ నారాయణ, సత్యనారాయణ, నాజర్ జి వ్యవహరించారు. మృత వీరుల స్థూపాన్ని మాజీ ఎమ్మెల్సీ పి జె చంద్రశేఖర్ ఆవిష్కరించి, మృత వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృత వీరులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తో పాటుగా రాష్ట్ర, జాతీయ, జిల్లా సముతుల నాయకులతోపాటు




మహాసభ ప్రతినిధులు మృత వీరుల స్థూపం వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన మృత వీరులారా లాల్ సలాం పాట మృత వీరుల త్యాగాలను గుర్తు చేశాయి. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ను సిపిఐ జాతీయ సమితి నాయకులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ప్రారంభించారు. అనంతరం (తరువాయి 5లో...)




## నేడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

కార్యక్రమానికి హాజరు కానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 24)
సోమవారం సాయంత్రం 3 గంటలకు మార్కాపురం పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆశీస్సులతో మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మాలపాటి వెంకట్‌రెడ్డి, పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు,

(తరువాయి 4లో...)

## టీడీపి అభ్యర్థులను గెలిపించే వారినే పార్లమెంటు కమిటీలకు ఎన్నుకోవాలి









## నేడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

ఒంగోల ఎంపీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు పాల్గొననున్నారు. కావున మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం కార్యకర్తలు, తెలుగుదేశం నాయకులు, రైతులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ, వార్డ్ కమిటీల సభ్యులు, మహిళలు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమానికి వేలాదిమంది తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

### మొదటి పేజీ తరువాయి

## అక్టోబర్ 2 నాటికి ఏపీలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తాం

మచిలీపట్నంలో 19 వేల టన్నుల చెత్త తొలగించినట్లు వివరించారు. అదనపు మెషీన్లతో వేగంగా చెత్త తొలగించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. "ఘన, ద్రవ వ్యర్థాలు తొలగించేందుకు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' ద్వారా చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నాం. రాష్ట్రంలో రోజూ 7,500 టన్నుల ఘన వ్యర్థాలు వస్తున్నాయి. వీటి నిర్వహణకు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. ద్రవ్య వ్యర్థాల నిర్వహణకు రెండేళ్లలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం" అని నారాయణ తెలిపారు.

## సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ ఏపీ మంత్రి కందుల దుర్గేష్

సమంజసమని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. కుల, మత, పార్టీ, ప్రాంత, వర్గాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శక విధానంలో సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఒకవేళ పొరపాటున అర్హులెవరికైనా పెన్షన్ తొలగిస్తే మళ్లీ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కొందరు ఎలాంటి వైకల్యం లేకుండా పెన్షన్ పొందుతున్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. అటువంటి వారికి చెక్ పెడతామన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా స్పష్టం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, జడ్పీటీసీ సూరిబాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో 59 మందికి రూ.29.72 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ పత్రాల పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## అంతరిక్షంలో సుదూర తీరాలను శోధిద్దాం

ప్రారంభించనున్నామని, మరి కొన్నేళ్లలో సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుంటామని ప్రధాని పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి ప్రైవేటు రంగం మరింతగా ముందుకు రావాలని సూచించారు. అంతరిక్ష విజన్‌లో భాగంగా తదుపరి తరం సంస్కరణలను తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు.

## పోలవరం ముంచింది జగన్... పూర్తి చేస్తోంది చంద్రబాబు

విధ్వంసం చేశారని అనగాని ఆరోపించారు. కేంద్రం కేటాయించిన నిధులను సైతం దుర్వినియోగం చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం నిర్వాసితులకు ఒక్క రూపాయి అయినా ఖర్చు చేసిందా అని ఆయన ప్రశ్నించారు. మొత్తం పాలనలో 3.40 శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయారని, బడ్జెట్‌లోనూ నిధులు కేటాయించలేదని గుర్తుచేశారు. "పోలవరం నాకు అర్థం కావడం లేదు, ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేను" అని గతంలో అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు.

26 నెలల పాటు జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి, రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టునైనా సందర్శించి పనులు వేగవంతం చేసే ప్రయత్నం చేశారా అని అనగాని నిలదీశారు. వైసీపీ హయాంలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 33 మంది మరణించారని, గుండ్లకమ్మ, పులిచింతల, ఎర్రకాలువ వంటి అనేక ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయని, వీటన్నింటికీ జగన్ ప్రభుత్వ అసమర్థతే కారణమని ఆరోపించారు. దమ్ముంటే ఈ ప్రాజెక్టుల విధ్వంసంపై చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పనులపై ప్రత్యేక దృష్టి సారించారని అనగాని తెలిపారు. ఇప్పటికే మూడుసార్లు ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో సందర్శించి, నిర్వాసితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని చెప్పారు. కేంద్రం నుంచి రూ.12,157 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం సాధించామని, ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న నిర్వాసితుల ఖాతాల్లో రూ.1000 కోట్లు జమ చేశామని వివరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో పోలవరం కోసం రూ.6,705 కోట్లు కేటాయించామన్నారు.ప్రస్తుతానికి పోలవరం పనులు 80 శాతం పూర్తయ్యాయని, ఈ 14 నెలల్లోనే 6 శాతం పనులను విజయవంతంగా పూర్తి చేశామని మంత్రి స్పష్టం చేశారు. రూ.990 కోట్లతో చేపట్టిన నూతన డయాఫ్రం వాల్ నిర్మాణం 500 మీటర్లు పూర్తయిందని, ఎడమ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. చెప్పిన సమయానికి, అంటే 2027 డిసెంబర్ నాటికి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అసలు పోలవరం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని, చర్చకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నామని అనగాని సత్యప్రసాద్ పునరుద్ఘాటించారు.

## చట్టసభలు.. ప్రజా సమస్యలపై చర్చించడానికే గానీ.. రాజకీయ లబ్ధికి కాదు: అమిత్ షా

ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. దీని గురించి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆలోచించాలి. అర్థవంతమైన చర్చలు జరగాలి. సభా గౌరవాన్ని, స్పీకర్ పదవి గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి. ప్రజాసమస్యలపై నిష్పాక్షపాతమైన చర్చలు జరపడానికి చట్ట సభలను వేదికగా మార్చుకోవాలి. వాటి నిబంధనల మేరకు సమావేశాలు జరిగేలా చూడాలి"అని అన్నారు.

సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి తొలి భారతీయ స్పీకర్‌గా పనిచేసిన విఠల్‌భాయ్ పటేల్‌కు కేంద్రమంత్రి అమిత్ షా నివాళులర్పించారు. వందేళ్ల క్రితం స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికతోనే దేశంలో పార్లమెంటరీ చరిత్ర మొదలైందన్నారు. అప్పటి బ్రిటిష్ పాలనలో 1919 డిసెంబర్ 24న దేశంలో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఏర్పాటైంది. 1925లో విఠల్‌భాయ్ పటేల్ ఈ సభకు స్పీకర్‌గా ఎన్నికయ్యారు.

## భారత్.. ట్రంప్‌ను సీరియస్‌గా తీసుకో.. నిక్కీహేలీ సూచన

మిత్రులు ఉండాలి అన్న అంశం చాలా ముఖ్యమైంది. దానిని ఏమాత్రం విస్మరించదకూడదు" అని ఆమె పోస్టు చేశారు. ఆంక్షలు విధించి భారత్‌ను అమెరికా దూరం చేసుకోవడంపై నిక్కీ హేలీ గతంలో కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనాను ఎదుర్కోవాలన్న వ్యూహాత్మక లక్ష్యాల సాధనకు ట్రంప్ నిర్ణయాలు విపత్కరంగా మారాయని ఇటీవల ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ పత్రికకు రాసిన కాలమ్‌లో ఆమె స్పందిస్తూ "ప్రపంచంలో ఆరోవంతు జనాభాకు కేంద్రం భారత్. అత్యంత యువ జనాభాతో చైనాను దాటేసింది. మరోవైపు డ్రాగన్ జనాభాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ " అని పేర్కొన్నారు.

మరో వైపు భారత్ లాంటి మిత్రదేశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూరం చేసుకోవడంపై మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన దౌత్య ప్రయత్నాలు జరగకుండా, అల్టిమేటంలు జారీ చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. భారత్, అమెరికా మధ్య పోరు దురదృష్టకరమని అభివర్ణించారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీ మధ్య ఈ పోరాటం దురదృష్టకరం. సాధారణ వ్యాపార విధానంలో నిజమైన దౌత్య ప్రయత్నం లేకుండా గొప్ప దేశాలు ఎల్లప్పుడూ ప్రజలకు అల్టిమేటంలు ఇవ్వడం ద్వారా గొప్పతనాన్ని ప్రదర్శించవు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పాలనలో చర్చలు పరస్పర సహకారం, గౌరవం ద్వారా జరిగాయి. కానీ ఇప్పుడు కొంచెం ఎక్కువ ఆదేశాలు, ఒత్తిడితో జరుగుతున్నాయి" అని జాన్ కెర్రీ తెలిపారు.

**పుతిన్ చర్యలతో సంతోషంగా లేను**

రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి చేయడంపై అమెరికా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధానికి ఈ చమురు సొమ్ము ఉపయోగపడుతోందని.. భారత్ అవసరం వెతుక్కొని వ్యాపారం చేస్తోందని ట్రంప్ సలహాదారుడు పీటర్ నవారో తీవ్ర ఆరోపణలు చేశారు. ట్రంప్ 25శాతం పెనాల్టీలను భారత్ దిగుమతులపై విధించారు. ట్రంప్ కార్యవర్గం కీలక నాయకులు న్యూఢిల్లీపై తరుచు నోటికొచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారు. మరోవైపు చమురు ధరలు పెరిగితే 150 కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడతారని భారత్ వాదిస్తోంది.

## గగన్‌యాన్ మిషన్.. ఎయిర్ డ్రాప్ టెస్ట్ విజయవంతం

పారాచూట్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సంక్లిష్టమైన ఈ వ్యవస్థ పనితీరును పరీక్షించడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు సమాచారం.

**నా జీవితంలో ముఖ్యమైన గురువులు వారే: శుభాంశు శుక్లా**

భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో చేపట్టిన గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇస్రో అనేక పరీక్షలు నిర్వహిస్తోంది. జులైలో సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్‌కు సంబంధించి రెండు హాట్ టెస్టులను విజయవంతంగా చేపట్టింది. 2027లో తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఇటీవల వెల్లడించారు.

## సాయి తత్వంపై ప్రచారం కల్పించాలి

### మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 24)

సాయి సత్సంగాన్ని మించిన సాధన మరొకటిలేదని, సాయి తత్వాన్ని విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికను అలవరచు కోవాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. స్థానిక సాయిబాబా దేవస్థానంలో ఆదివారం శ్రీ సద్గురు సాయి సేవాసమితి శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం సంయుక్తంగా నిర్వహించిన సత్సంగ కార్యక్రమంలో సాయి టి.వి నిర్వాహకులు అనిల్ కుమార్, సాయి వాహిని సాయి తత్వం – మానవత్వం సాయి మార్గంలో మహిళా శక్తి అనే అంశాల గురించి సత్సంగ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సాయిబాబా దేవస్థానాల్లో సత్సంగ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలును కూడా సంస్థ నిర్వహిస్తుందని తెలిపారు. సాయి టి.వి అనిల్ కుమార్ సాయి సచ్చరిత్ర సారాంశము పారాయణం చేయడంతో పాటు అందులోని సాయి తత్వాన్ని భక్తులు అనుసరించాలన్నారు. సాయి టివి అనిల్ కుమార్ సాయి వాహిని లను దేవస్థానం కమిటీ, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, శాలువా, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ముక్కు కాశి రెడ్డి, కేటీఆర్ టెక్నో స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతిరెడ్డి, జాతీయ ఆర్య వైశ్య సత్రాల సముదాయం చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, సాయిబాబా దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, కమిటీ ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మండ్లా వెంకటేశ్వర్లు, వీసీ రామశాస్త్రి, శ్రీరాం మురళి, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పెద్దన్న, పుల్లారెడ్డి, నార్లపాటి సాంబశివరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## సైక్లింగ్‌తో ఆరోగ్యం మెండు

దైనందిన జీవనశైలిలో భాగం చేసుకోవాలని తెలిపారు. వాహనాల వాడకంతో పెరుగుతున్న కాలుష్యం ఓ సమస్యగా మారిందని, మనం రోజూ కొంతసేపు సైకిల్ వాడితే, ఆ పర్యావరణ భారం కొంతవరకూ తగ్గుతుందని, ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో, కొంత దూరం వరకు సైకిల్ వాడటాన్ని అలవాటుగా మార్చుకుంటే, అది భవిష్యత్ తరాల కోసం మనం చేసే గొప్ప బహుమతిగా నిలుస్తుందన్నారు. పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని, రోజూ కొద్ది సమయం సైక్లింగ్ వంటి వ్యాయామానికి కేటాయిస్తే, మరింత ఫిట్‌గా ఉండగలుగుతారని, దీని వల్ల శారీరక సామర్థ్యంతో పాటు, మానసిక స్థైర్యం పెరుగుతుందని, ప్రజలకు ఇంకా మెరుగైన సేవలను అందించగలుగుతామన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై దృష్టి సారించాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటను మన పెద్దలు ఎంతో దూర దృష్టితో చెప్పారని, మన జీవితాల్లో ఆరోగ్యం బలంగా ఉన్నప్పుడు, మనం ఏ పనినైనా పూర్తి నిబద్ధతతో చేయగలుగుతామని, కుటుంబానికి, సమాజానికి, దేశానికి మనం మరింత మంచిగా సేవ చేయగలుగుతామని జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరిలో ఆరోగ్యపు అభిప్రాయాన్ని నాటాలని, ప్రతి మనిషి తన జీవితంలో కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని, నడక, జాగింగ్, సైక్లింగ్ సాధన ప్రతి రోజు ఆచరిస్తే ఆరోగ్యం కోసం మనం చేసే ఈ చిన్న చర్యలు, భవిష్యత్‌లో పెద్ద మార్పులకు నాంది అవుతాయి. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు , ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఆర్ ఎస్సైలు ప్రసాద్, సురేష్, తిరుపతి స్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా ప్రారంభమైన సిపిఐ రాష్ట్ర మహాసభలు










సభా స్థలిలో సంతాప తీర్మానాన్ని పి జగదీష్ ప్రవేశపెట్టగా మహాసభల లోని ప్రతి ఒక్కరు లేచి నిలబడి అమరవీరులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుని పలుకులుగా నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న) మాట్లాడుతూ 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు ఒంగోలులో నిర్వహించేందుకు అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాకలు తీరిన పార్టీ నాయకులు చైతన్యంతో ఉత్సాహంతో ఉరకలేసే యువతరం కార్యకర్తలు ఒంగోలు నగరానికి రావడం సంతోషదాయకమని పేర్కొన్నారు. మూడు వెనుకబడిన ప్రాంతాలను తీసుకొని అభివృద్ధి లక్ష్యంగా 1970లో స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లా ఏర్పడిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన మార్కాపురం పలకలు, చీమకుర్తి గ్రానైట్, ఒంగోలు గిత్త జిల్లా ప్రత్యేకతలు అన్ని పేర్కొన్నారు. అయితే అనుకున్న స్థాయిలో జిల్లా అభివృద్ధి జరగలేదని, ఇప్పటికీ ఉపాధి కోసం జిల్లా ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోవటం పరిపాటిగా మారిందన్నారు. జిల్లాలో ప్రధాన సమస్య సాగు తాగు నీరు అన్నారు. దీనిని అధిగమించటానికి కామ్రేడ్ పూల సుబ్బయ్య పోరాట ఫలితంగా వెలుగొండ ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారన్నారు. పూల సుబ్బయ్య గారి పోరాట పటిమను గుర్తుచేస్తూ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు కామ్రేడ్ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుగా నామకరణం చేశారన్నారు. 29 సంవత్సరాలుగా ప్రాజెక్టు పనులు నత్త నడక సాగుతున్నాయన్నారు. ప్రకాశం జిల్లా పోరాటాల గడ్డ అన్నారు. ఒంగోలు ప్రాంతంలో అమరవీధులు మాదాల నారాయణస్వామి, నల్లూరి అంజయ్య, సివి రాఘవయ్య ప్రసిద్ధులు అన్నారు. పార్టీ నిషేధిత సమయంలో కామ్రేడ్ నారాయణస్వామి ఆచూకీ చెప్పాలంటూ ఆయన సోదరులు మాదాల కోటయ్య, మరొక కామ్రేడ్ మాదాల నరసయ్యలను పోలీసులు తుపాకీలతో కాల్చి చంపారన్నారు. మద్దిపాడు మండలం మాదేళ్ల గుంట పాలెం కు చెందిన ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ పార్టీ నిషేధిత కాలంలో మూడు సంవత్సరాల పాటు అజ్ఞాత జీవితం గడిపారు అన్నారు. అలాగే కటారి బలరామిరెడ్డి, నాపని వెంకటస్వామి, పెరవలి శ్రీరాములు, గుజ్జుల ఎలమందారెడ్డి, ఆయన సతీమణి గుజ్జుల సరళ దేవి, గురు స్వామి రెడ్డి, మస్తానయ్య, కొమ్ము కాశిరెడ్డి, పడమనేని రాములు, సోడా రెడ్డి, రావుల వెంకయ్య, హే అరుణమ్మ, రావులపల్లి చెంచయ్య, చెన్నయ్య, తుపాకుల బసవయ్య, కె వి వి ప్రసాద్ వంటి వారు పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశారన్నారు. అలాగే కళా రంగంలో మాదాల రంగారావు, టి కృష్ణ, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, వందేమాతరం శ్రీనివాస్, చంద్ర నాయక్ వంటి ఆణిముత్యాలను అందించిన జిల్లా ప్రకాశం జిల్లా అని పేర్కొన్నారు. మహాసభలను సిపిఐ కేంద్ర సమితి సభ్యురాలు కామ్రేడ్ వహీదా పర్వీన్ ప్రారంభిస్తూ ప్రస్తుతం పార్టీ మాజీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతితో భాద లో ఉందన్నారు. గొప్ప నాయకుడ్ని కోల్పోయామన్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ లో సభ్యులుగా కొనసాగుతున్నందుకు మనమంతా గర్వపడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ ఎల్లప్పుడు పోరాటాలతో, ఉద్యమాలతో పేద ప్రజలు, కార్మికులకు అండగా ఉద్యమాలను చేస్తూ, సైంటిఫిక్ గా ఆలోచిస్తూ ముందుకు నడుస్తుంది అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని తరిమి కొట్టేందుకు సిపిఐ నాయకులు జైలుకు వెళ్లాలని, ఆస్తులు పోగొట్టుకున్నారని, బలిదానాలు చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయితే అదే స్థాయిలో ఆర్ ఎస్ ఎస్ ఏనాడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనలేదన్నారు. బ్రిటిష్ వారికి తొత్తులుగా మారి స్వాతంత్ర సమరయోధులను ఇబ్బందులు పెట్టిన ఆర్ఎస్ఎస్ నాయకులు అని గుర్తు చేశారు. అలాంటి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలైన బిజెపి నేడు దేశంలో పాలన సాగిస్తుందన్నారు. ఎర్రకోటపై స్వాతంత్ర దినోత్సవం నాడు ప్రధాని మోడీ స్వతంత్ర సమర యోధులను తలుచుకోకుండా కేవలం ఆర్ఎస్ఎస్ నాయకుడైన సావర్కర్ ను పొగడటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకువచ్చేందుకు బిజెపి నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. పేద ప్రజలకు దక్కవలసిన దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారన్నారు. మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పార్టీ నిర్మాణం గ్రామీణ స్థాయి నుండి బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలలోకి యువత ఎక్కువగా రావాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ సూరవరం మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మతోన్మాద పార్టీలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయంగా ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.ట్రంప్ టారిఫ్ ల పేరుతో పేరుతో దేశంపై దాడి చేస్తున్నారన్నారు. రష్యా, చైనా, భారత్ ఏకమైతే అమెరికా ఆధిపత్యాన్ని కొల్లగొట్టలేమా అని ప్రశ్నించారు. పెహల్గాం యుద్ధాన్ని ట్రంప్ ఆపమంటేనే మోడీ ఆపాడని పేర్కొన్నారు. దేశ ప్రజలకు అండగా అమెరికాకి వ్యతిరేకంగా మోడీ ట్రంప్ ని ప్రశ్నించే దమ్ము లేదా అన్నారు. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ను లొంగ తీసుకొని ఓట్లను తొలగిస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్యం పై దాడి అన్నారు. 30 రోజులు జైలులో ఉంటే పదవులు పోయే చట్టం చేస్తున్నామని ప్రతిపక్ష పార్టీలను బిజెపి బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు. బిజెపిపై పోరాటమే ఏజెంట్గా వామపక్ష పార్టీలన్నీ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. మోడీ బాటలోనే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కూడా పాలన సాగిస్తున్నారు. మనువాదుల ఎజెండాను టిడిపి, జనసేన భుజానికి ఎత్తుకున్నాయన్నారు. ప్రశ్నించడానికి పుట్టిన పార్టీ జనసేన అని చెప్పిన పవన్ కళ్యాణ్ ప్రశ్నించడం మానివేశారన్నారు. గతంలో జగన్ చేసిన తప్పులు చంద్రబాబు నాయుడు కూడా చేస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు మాటలకు, చేతలకు సంబంధం లేకుండా పాలన సాగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంగా వైసిపి విఫలమైందన్నారు. దాని స్థానంలో వామపక్షాలు కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ నాడు జగన్, నేటి చంద్రబాబు నాయుడు ప్రజలను గాలికి వదిలేసి పాలన సాగిస్తున్నారు. కార్పొరేట్ శక్తులను వెంటవేసుకొని దోచిపెడుతున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫోటో ఎగ్జిబిషన్ను ప్రారంభించిన సిపిఐ జాతీయ నాయకులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ వెంకయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారానే వారి ఎత్తులను తిప్పి కోట కలుగుతున్నామన్నారు. కర్ణాటక రాష్ట్రంలో రైతులకు చెందిన 18 వందల ఎకరాల భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటే 1200 రోజులపాటు పోరాటం చేసి తిరిగి భూములను సాధించుకున్నామన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు కరేడులో 8500 ఎకరాల భూమిని లాక్కున్నారని, భూమి రైతులకు దక్కేవరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. రైతులకు భూమి దగ్గర రైతుల పక్షాన సిపిఐ నిరుస్తుందని పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ చెట్టు నీడలో పెరిగిన కారణంగా తాను ఈరోజు నాయకుడిగా ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలు పోరాటంలో అండగా ఉండటంతో పాటుగా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈపాటికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి అనేక పర్యాయాలు లేఖలు రాసిన సంగతిని గుర్తు చేశారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా, కుల నిర్మూలన కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం సాగే పోరాటాలలో మీడియాగా తమ వద్దు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. మహా టీవి ఎండి మారెళ్ళ వంశీకృష్ణ మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల పండుగ సందర్భంగా ఒంగోలులో 28వ రాష్ట్ర మహాసభలను నిర్వహించటం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. జిల్లాలో ప్రజలు కష్టపడే తత్వం కలవాలని, మంచి తనానికి ప్రతిరూపంగా నిలుస్తానన్నారు. కొత్తపట్నం కమ్యూనిస్టు పాఠశాల రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కమ్యూనిస్టు పార్టీ కి బీజాలు వేసింది అని చెప్పటానికి గర్వపడుతున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. అలాగే మీడియా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా నిర్వహించే పోరాటాలలో సిపిఐ అండగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్,చిన్నం పెంచలయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ రామకృష్ణ, కోశాధికారి పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కళారూపాలు, బుర్రకథ విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో సిపిఐ కేంద్ర సమితి సభ్యురాలు అక్కినేని వనజ, ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు మాదాల రవి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# యోగా, వ్యాయమ సాధనతో ఒత్తిడి దూరం

## ఫిట్ ఇండియా కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

## సైక్లింగ్ వలన ఆరోగ్యం మెరుగు – ఎస్ఐ నరసింహారావు



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 24)**

ఎస్పీ ఏఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా శనివారం కంభం సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు, సిబ్బంది కలిసి అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్ని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కంభం సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ ఒక ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఒక కీలక అడుగు అభివర్ణించారు. మనిషి ఆరోగ్యం కేవలం వ్యక్తిగత ప్రయోజనం మాత్రమే కాదని, సమాజాన్ని, దేశాన్ని బలోపేతం చేసే శక్తిగా మారుతుందన్నారు. నేటి వేగవంతమైన జీవన శైలిలో ప్రతిరోజూ మనం ఎక్కువగా బైకులు మరియు కార్లలో ప్రయాణించడం ఒక అలవాటుగా మారిందని, ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తున్నప్పటికీ, శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా సైక్లింగ్ సాధారణ ఆరోగ్యపరిరక్షణ కోసం ఒక సరళమైన, సురక్షితమైన మార్గమని, ఇది కేవలం శరీరానికి మేలు చేయడం మాత్రమే కాక, పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని, అందరూ ప్రజలు దీనిని తమ దైనందిన జీవనశైలిలో భాగం చేసుకోవాలని తెలిపారు. వాహనాల వాడకంతో పెరుగుతున్న కాలుష్యం ఓ సమస్యగా మారిందని, మనం రోజూ కొంతసేపు సైకిల్ వాడితే, ఆ పర్యావరణ భారం కొంతవరకూ తగ్గుతుందని, ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో, కొంత దూరం వరకు సైకిల్ వాడటాన్ని అలవాటుగా మార్చుకుంటే, అది భవిష్యత్ తరాల కోసం మనం చేసే గొప్ప బహుమతిగా నిలుస్తుందన్నారు. పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని, రోజూ కొద్ది సమయం సైక్లింగ్ వంటి వ్యాయామానికి కేటాయిస్తే, మరింత ఫిట్‌గా ఉండగలుగుతారని, దీని వల్ల శారీరక సామర్థ్యంతో పాటు, మానసిక స్థైర్యం పెరుగుతుందని, ప్రజలకు ఇంకా మెరుగైన సేవలను అందించగలుగుతామన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై దృష్టి సారించాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటను మన పెద్దలు ఎంతో దూర దృష్టితో చెప్పారని, మన జీవితాల్లో ఆరోగ్యం బలంగా ఉన్నప్పుడు, మనం ఏ పనినైనా పూర్తి నిబద్ధతతో చేయగలుగుతామని, కుటుంబానికి, సమాజానికి, దేశానికి మనం మరింత మంచిగా సేవ చేయగలుగుతామని ప్రతి ఒక్కరిలో ఆరోగ్యపు అభిప్రాయాన్ని నాటాలని, ప్రతి మనిషి తన జీవితంలో కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని, నడక, జాగింగ్, సైక్లింగ్ సాధన యోగా ప్రతి రోజు ఆచరిస్తే ఆరోగ్యం కోసం మనం చేసే ఈ చిన్న చర్యలు, భవిష్యత్‌లో పెద్ద మార్పులకు నాంది అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# దూసుకెళ్తున్న బిఎస్ఎన్ఎల్ బంపర్ ఆఫర్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బియస్‌యన్‌యల్ ఈ నెల 1 వ తేదీ నుంచి ప్రారంభించిన సరికొత్త ఫ్రీడం ప్లాన్ విజయవంతంగా నడుస్తున్నందన్నారు. తాము ఊహించిన దాని కన్నా అద్భుతమైన ప్రతిస్పందన ప్రజల నుంచి వస్తోందని, ఈ నెల 23వ తేదీ వరకూ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పన్నెండు వేల మందికి పైగా నూతన వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని, ఆ సంస్థ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆపరేషన్స్ డి.జి.యం. వి.అనంత కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో 290 పైగా 4జి టవర్లు పనిచేస్తున్నాయని, తద్వారా తమ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన డేటా, వాయిస్ కాల్స్ సేవలను అందించటానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ ఆఫరు అగస్టు 31తేదీతో ముగుస్తున్నదని, ప్రజలందరూ మిగిలిన 7 రోజులలో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, సిమ్ కార్డు కావలసిన వారు దగ్గరలోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ ప్లాను కింద కేవలం రూ.1 తో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజిలు, ఉచిత సిమ్ కార్డును బి.యస్.యన్.యల్ అందిస్తోంది. ఎం.యన్.పి. ద్వారా వచ్చే వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపారు.

# కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన పియస్ఆర్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన తర్వా తొలిసారి ఒంగోలు వచ్చిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని బృందావన్ ఫంక్షన్ హాల్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ ని అభివృద్ధి చేయాలని, కమ్మ కులంలో ఉన్న పేదలను కార్పొరేషన్ ద్వారా ఆదుకోవాలని కోరారు, పి.యస్.ఆర్ తోపాటు మండవ మురళీకృష్ణ, మండవ సుబ్బారావు, గట్టినేని అయ్యన్న,తదితరులు ఉన్నారు.

# ఘనంగా కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)**

మండల తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో కాటూరివారిపాలెం గ్రామ ప్రజలు ఆదివారం రాత్రి కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆకాశాన్ని అంటే విధంగా నిర్వహించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ కాటూరివారిపాలెం గ్రామ ప్రజలకు, అలాగే పొదిలి మండల ప్రజానీకానికి ఒక భరోసా నాయకత్వాన్ని అందిస్తున్న నరేష్ బాబు నాయకత్వంలో మరిన్ని వేడుకలు నిర్వహించుకోవాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పొదిలి పంచాయతీ మాజీ ప్రెసిడెంట్ కాటూరి నారాయణరావు, హనుమంతరావు, రాయపాటి అశోక్, కొల్లా నరేంద్ర, రావిపాటి ఆంజనేయులు, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మామిడిపల్లి వెంకటేశ్వర్లు, 18వ వార్డు ప్రెసిడెంట్, కాటూరిపాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో మిన్నంటిన విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు





**పొదిలి బస్టాండ్ సెంటర్‌లో ఆకర్షణగా భారీ కటౌట్**
**గ్రామగ్రామాన అన్నదానాలు, కేక్‌కటింగ్‌లు**
**ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ**
**ఊరూరా పండుగ వాతావరణం**
**కందుల కుటుంబానికి అభిమానాన్ని చాటుకున్న పార్టీ కార్యకర్తలు**

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 24)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద 60 అడుగులు, పొదిలి పట్టణంలోని బస్టాండ్ వద్ద కందుల విగ్నేష్‌రెడ్డి 25 అడుగుల భారీ కటౌట్లను అభిమానులు ఏర్పాటు చేశారు. మార్కాపురం నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఫ్లెక్సీలు, అన్నదాన వితరణలు, కేక్ కటింగ్ లు తెలుగుదేశం కార్యకర్తలు



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో తెలుగుదేశం కార్యకర్తలు కందులు విగ్నేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని వారి మాతృమూర్తి కందుల వసంతలక్ష్మి స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక వికలాంగుల పాఠశాలలో ఉదయాన్నే అల్పాహారం స్వయంగా పిల్లలకు వడ్డించారు. మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి , కందుల రోహిత్ రెడ్డి,కందుల వేణుగోపాల్ రెడ్డి మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం అల్పాహార వితరణ చేశారు. అనంతరం కందుల వేణు గోపాల్ రెడ్డి మార్కాపురంలోని జనరల్ హాస్పిటల్ లో రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీం ఖాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.





# పార్టీ ప్రతిష్ఠను నిలబెట్టే విధంగా వ్యవహరించాలి

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

పార్టీ నాయకులంతా ఐకమత్యంగా ఉంటూ, పార్టీ ప్రతిష్ఠను నిలబెట్టే విధంగా వ్యవహరించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కోరారు. ఒంగోలు జిల్లా పార్లమెంట్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఒంగోలు నగరంలోని పీఏజీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఏవరికి ఇచ్చిన అందరం సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష పదవి విషయంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అంతిమ నిర్ణయం తీసుకుంటారని ఆ నిర్ణయాన్ని మనందరం గౌరవిద్దామని జనార్ధన్ కోరారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులుగా వచ్చిన గుమ్మడి సంధ్యారాణి , కర్నూల్ కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, మంత్రి స్వామి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బి ఎన్ విజయ్‌కుమార్, యర్రగొండపాలెం, దర్శి టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు గూడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగకు జాగ్రత్తలు పాటించాలి

**కొండపి విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఏ శ్రీనివాసులు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుడి విగ్రహాలు కొనుక్కొని మండపాలకు తీసుకొస్తుంటారు. విగ్రహాలు ట్రాక్టర్ లో తీసుకెళ్తున్నప్పుడు విగ్రహాల ఎత్తు వల్ల కొన్ని ప్రదేశాల్లో ఎలక్ట్రికల్ వైర్స్ తగిలి, విగ్రహాలు తీసుకెళ్తున్న వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలివినాయకుడి విగ్రహాల మండపాల దగ్గర నిర్వాహకులు సీరియల్ లైట్స్, డెకరేషన్స్ చేస్తుంటారు. కాబట్టి అక్కడ ఎలక్ట్రికల్ వైర్స్ కి ఇన్సులేషన్ డ్యామేజ్ కావడం కానీ , జాయింట్స్ వద్ద టేప్ సరిగా చుట్టక పోవడం వల్ల కానీ ప్రమాదాలు జరిగే అవకాశం వుంది. అలా ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు (శోభాయాత్ర) మార్గాలలో ఎలెక్ట్రికల్ లైన్స్ తక్కువ యెత్తు లో వుండి విగ్రహాలకు తగిలి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలివిగ్రహాల నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో నిర్వాహకులు టెంపరరీ లైటింగ్ అరేంజమెంట్స్ చేస్తూ ఉంటారు. అక్కడ యెటువంటి ఎలెక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలివినాయకుడి మండపాలకు టెంపరరీ ఎలెక్ట్రికల్ సర్వీసు కనక్షన్ మండప నిర్వాహకులు తీసుకునే విధంగా చూసుకోవాలని కొండపి ఏఈ విద్యుత్ అధికారి శ్రీనివాసులు తెలిపారు.

# కనిగిరి పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మున్సిపల్ కమీషనర్ పి కృష్ణ మోహన్‌రెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 24)**

కనిగిరి పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలు ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం రసాయనాలు, హానికర రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ లతో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడవద్దన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితం అవుతుందని తెలిపారు. కావున పుర ప్రజలు మట్టి విగ్రహాలను వాడి వాతావరణం కాలుష్యం కాకుండా చూడాలని కమీషనర్ కోరారు.

# గ్రామాల్లో నాణ్యమైన వైద్యానికి ఆర్ఎంపీ, పీఎంపీలు కీలకం

**అత్యవసర సమయాలకు తగినట్లు శిక్షణ, సర్టిఫికేట్లు అందించాలి**
**ఆర్ఎంపీ, పీఎంపీ పట్టణ గ్రామీణ వైద్యుల ఐక్య వేదిక సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభ**
**ముఖ్య అతిథులుగా పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన**




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 24)**

గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్యం అందించడానికి ఆర్ఎంపీ, పీఎంపీ సేవలు చాలా కీలకమని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. దేశవ్యాప్తంగా కూడా ఎంబీబీఎస్ వైద్యుల కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రాథమిక వైద్య సేవలకు ఆర్ఎంపీ, పీఎం పీలను మరింత ఉపయోగించుకోవాలని, అందుకోసం వారికి మరింత శిక్షణ, ప్రోత్సాహం ఇవ్వా ల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ బడ్జెట్ సహకరిస్తే వారికి నెలనెలా కొంత గౌరవ వేతనం కూడా ఇస్తే బావుటుందని అభిప్రాయ పడ్డారు. ఆ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకుని వెళ్తానని తెలిపారు. వినుకొండ పట్టణంలో గంగినేని కళ్యాణ మండపంలో ఆర్ఎంపి, పిఎంపి, పట్టణ గ్రామీణ వైద్యుల ఐక్య వేదిక సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ మహాసభలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు. ఆ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, సమాజానికి గ్రామీణ వైద్యులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. ప్రభుత్వ పరంగా వారికి అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు తక్షణ వైద్య సాయం అవసరం అన్న ఆయన అకస్మాత్‌గా బీపీ, షుగర్ డౌన్ అయినా, పెరిగినా, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ముందు ప్రాణం నిలబడాలంటే పెద్ద డాక్టర్ వచ్చేలోపు ప్రాథమిక వైద్య సహాయం అందాలన్నారు. అందుకోసమైనా ఆర్ఎంపీ, పీఎంపీలకు మంచి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కత్తి పోట్లు పొడుచుకున్న ఇద్దరూ వైకాపా కార్యకర్తలే

**వాళ్లిద్దరూ బొల్లా బ్రహ్మనాయుడు వద్ద పనిచేసిన వారే**
**ఇరుకుటుంబాల మధ్య ఘర్షణకు రాజకీయ రంగు**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 24)**

తన వద్దే పనిచేసిన ఇద్దరు వ్యక్తులు, వారి కుటుంబాల మధ్య ఘర్షణకు రాజకీయ రంగు పులిమి తెలుగుదేశం పార్టీ మీద నిందలు వేయడం ఎక్స్ ఎమ్మెల్యే వైయస్సార్సీపి ఇంచార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు దిగజారుడుతనానికి నిదర్శమని వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీ యాదవ్ ధ్వజమెత్తారు. నూజెండ్ల మండలంలోని తెల్లబాడు పంచాయతీలోని టీ అన్నవరం గ్రామంలో కత్తిపోట్లపై వైకాపా, బొల్లా రాజకీయంగా చేస్తున్న విమర్శలను ఘాటుగా ఖండించారు. ఆయన ఊరులో పోలేరమ్మ జాతర సందర్భంగా ప్రసాద్, గోపీల మధ్య వివాదాన్ని జరిగితే అది తెలుగుదేశం పార్టీకి ఎలా సంబంధమని ప్రశ్నించారు. వివరాల్లోకి వెళితే కత్తిపోట్లుకు దిగిన గోపీ, ప్రసాద్ ఇద్దరూ ఎంతో కాలంగా వైకాపాలోనే క్రియాశీలకంగా పనిచేస్తున్న విషయం నిజం కాదా అని నిలదీశారు. గోపి తాత రామ యోగియ్య 18 ఏళ్లు బొల్లా పొలం వద్దనే మేనేజర్‌గా పనిచేశారని, అతడిని తొలగించి ప్రసాద్‌ను నియమించుకున్న తర్వాత ఇరువర్గాల మధ్య వివాదం మొదలైందన్నారు. పోలేరమ్మ జాతర సందర్భంగా చందాలు సేకరించే ప్రసాద్ గోపీ వాళ్ల ఇంటికి వెళ్లిన సమయంలో మాటామాట పెరిగింది, కత్తి పోట్లకు వెళ్లిందన్నది స్థానికంగా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమని తెలిపారు. గోపీప్రసాద్ ఇద్దరూ వైకాపాలో పనిచేస్తున్న ఫోటోలను కూడా ఆ సందర్భంగా చూపించారు. జగన్ పర్యటన సందర్భంగా ప్రసాద్ ర్యాలీల్లో పాల్గొన్న దృశ్యాలు ప్రదర్శించారు. ఇవన్నీ మరుగున పరిచి బొల్లా బ్రహ్మనాయుడు, వైకాపా పత్రిక ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగానే అసలు ఈ గొడవలన్నింటికీ ముఖ్య కారకుడే బొల్లా బ్రహ్మనాయుడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చని పల్లెల్లో స్వార్థ రాజకీయం కోసం బీసీలు, ఇతర కులాలు, వర్గాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని వాపోయారు. గతంలో ఎప్పుడూ వినుకొండలో ఇలాంటి పరిస్థితులు లేవని బొల్లా వచ్చిన తర్వాతనే కొట్లాటల పరిస్థితి తెచ్చారని అన్నారు. జీవీ ఆంజనేయులు ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా 30 ఏళ్లుగా రాజకీయంలో ఉన్నప్పటికీ ఎప్పుడూ ఇలాంటి దుస్థితి చూడలేదని, నూజెండ్ల మండలంలో బొల్లా రాజకీయం మొదలు పెట్టిన ఈ పదేళ్లలోనే దారుణాలన్నీ జరుగు తున్నాయన్నారు. వైకాపా వాళ్లే తన్నుకుని, పొడుచుకుని, చంపుకుని ఇతరులపై నిందలు వేస్తుంటే జనాలు చూసి నవ్వుతున్నారన్న మురళీ యాదవ్. ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని హిత వు పలికారు. సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం, స్థానికంకా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని తూర్పారబట్టారు. గతంలో రషీద్ హత్య విషయంలో కూడా ఇలానే దుర్మార్గంగా వ్యవహరించారని అన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు అప్పుడే తన మనుషులకు





సర్దిచెప్పుకుంటే పరిస్థితులు ఇంతవరకు వచ్చేవా అని ప్రశ్నించారు. అతడు ఎమ్మెల్యేగా ఉన్న అయిదేళ్లలో తెలుగుదేశం పార్టీ వారిని వెంటాడి వేధించి, దాడులు చేసి, కేసులు పెట్టి జైళ్లలోకి నెట్టిన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంతో సంయమనంతో వ్యవహరిస్తున్నామన్నారు. ఎవర్నీ ఇబ్బంది పెట్టొద్దని ఎమ్మెల్యే జీవీ అంజనేయులు పదేపదే చెబుతుంటారని తెలిపారు. గడిచిన ఎన్నికల్లో బొల్లా చేసిన అరాచకాల కారణంగానే ప్రజలు 30వేల ఓట్లతో అతడిని ఓడించారన్నారు. అప్పట్లో వైఎస్ వివేకా హత్య కేసుని ఇలానే చంద్ర బాబుపై వేయాలని చూశారని ఎద్దేవా చేశారు. వినుకొండలో బొల్లా చేసిన కబ్జాలు. రౌడీయిజంని ఇంకా ఎవరు మరిచిపోలేదన్నారు. దయచేసిన ప్రశాంత పల్లెల్లో చిచ్చు పెట్టొద్దని, విద్వేషాలు రేపొద్దని సూచించారు. బొల్లా బ్రహ్మనాయుడు వయస్సు రీత్యా అయినా కాస్తంతా హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కొమ్మ శ్రీనివాసరావు. వీరగంధం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ సామాజిక వర్గాన్ని ఇబ్బందులకు గురిచేసిన వైసీపీ ప్రభుత్వం

## ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

గత వైసిపి ప్రభుత్వం కమ్మ సామాజిక వర్గాన్ని అనేక ఇబ్బందులకు గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి అన్నారు,ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు సమీపంలోని త్రోవగుంట బృందావన కళ్యాణ మండపం నందు నిర్వహించిన 1కే డోనార్ క్లబ్ ఆత్మీయ సమావేశంలో నాదెండ్ల బ్రహ్మం చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో 1కే డోనార్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ ఒంగోలులోని తెలిపారు. తొలుత 50 మందితో ప్రారంభం అయిన 1కే డోనార్ క్లబ్ ప్రస్తుతం 400 మంది సభ్యులతో సేవలు అందిస్తుందని అన్నారు. మార్చి నాటికి 1000 మంది లక్ష్యంగా 1 డోనార్ క్లబ్ పనిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో నమ్మకం కలిగేలా కమ్మ సంఘం పని చేయాలని సంఘ వ్యవస్థాపకులు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య కోరారు, కమ్మ కులంతో



అటు ఇతర కులస్తులకు కూడా సేవలు అందించాలని సూచించారు. ఇతరులకు ఆదర్శంగా కమ్మ సంఘం నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ 2019 ముందుకు రాష్ట్రంలో సువర్ణ యుగం నడిస్తే ఆ తరువాత వచ్చిన వైసిపి రాష్ట్రంలో అరాచకం సృష్టించిందని అన్నారు,అమరావతిని ఒక కులానికి అంటకట్టి మహిళలను సైతం ఇబ్బందులు పెట్టారని ఆరోపించారు,నేడు చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సంక్షేమం అభివృద్ధితో ముందుకు నడుస్తుందని అన్నారు,ఒంగోలులో జరిగిన మహానాడు ద్వారానే టీడీపీకి పూర్వ వైభవం వచ్చిందన్న ఆయన త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేపట్టి కమ్మ కులస్థుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

తనకు చైర్మన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ల్యాబ్ టాప్, ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అతిథులు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆలా హనుమంతరావు, అధికార ప్రతినిధి రావుల పద్మజ, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, వివి సుజాత, మండవ సుబ్బారావు, కాట్రగడ్డ రఘు, పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), డాక్టర్ మండవ కమల, డాక్టర్ కమలహాసన్, నల్లూరి వెంకటేశ్వర్లు, కామేపల్లి శ్రీనివాసరావు, బొడ్డపాటి వెంకట్, గోగినేని రామరావు, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో విజయవాడ మహాధర్నాను జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నంబర్ 57ను అనుసరించి 2004కు ముందు నియామక ప్రక్రియ ప్రారంభించిన ఉపాధ్యాయులందరికీ, ఉద్యోగ, పోలీసు వారందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అందుకు తగినట్లుగా సోమవారం విజయవాడ ధర్నా చౌక్ అలంకార్ సెంటర్ నందు 2003 డీఎస్సీ టీచర్స్ ఫోరం వారు చేపట్టిన మహా ధర్నాకు యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. అందుకు తగినట్లుగా జిల్లాలోని యుటిఎఫ్ కార్యకర్తలు అందరూ భారీ ఎత్తున మహా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, డి వీరాంజనేయులు సంయుక్తంగా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

# 35 మందికి వైద్య సేవలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో స్థానిక స్వచ్ఛంద సంస్థ మన ఊరి ఆరోగ్య వికాసం ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించి 35 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు. ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కంకణాల కృష్ణ మోహన్, ఆసుపత్రి సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారు. డాక్టర్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ 40 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు అప్పుడప్పుడు షుగరు, బిపి పరీక్షలు చేయించుకుని రోగ నిర్ధారణ చేయించు కోవడం ముఖ్యమని అన్నారు. అందరూ ధ్యానం, యోగ వంటివి సాధన చేస్తూ ప్రశాంత జీవితం అలవాటు చేసుకోవాలని అన్నారు. ధీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా పరిక్షలు చేయించు కుంటూ,మందులు వాడటం ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ డాక్టర్ రావెళ్ళ రాజారావు దంపతులు, గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, రావెళ్ళ చెంచయ్య, మానికొండ వెంకటేశ్వర్లు, వీరమోసు మస్తాన్ రావు, ఆరోగ్య శిబిర భవన దాత గుంటుపల్లి పద్మావతి, గ్రామ ప్రజలు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్యామరాజుపురం గ్రామంలో మధ్యలో ఆగిపోయిన చర్చి పనులను, మౌలిక వసతులకు పునః ప్రారంభం

## మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 24)

దుర్గి మండలం శ్యామలాపురం గ్రామంలోని ఆగిపోయిన పనుల గురించి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ 2014-2019 తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, రెండు కోట్ల రూపాయలతో శ్యామరాజుపురం గ్రామంలో సిసి రోడ్లు, త్రాగునీరు, సత్రం, వాటర్ ట్యాంకులు,పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసింది తెలుగుదేశం పార్టీ అలాగే ఈ చర్చి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు గ్రాంట్ తీసుకొచ్చానని, ఆ తర్వాత కొన్ని అనివార్య కారణాలవల్ల మనం కేటాయించిన నిధులు, కొంతమేరకు పనులు జరిగాయని, ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో ఈ చర్చికి ?10 లక్షల గ్రాంట్ శాంక్షన్ చేశారని, ఇలాంటి మంచి వ్యక్తికి మన శ్యామరాజుపురం గ్రామస్తులు అందరూ అండగా ఉండాలని గ్రామస్తులను కోరారు. అంతేకాకుండా ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చామని అందులో భాగంగా ఎన్టీఆర్ పింఛన్ పెంపు అని గతంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన 3000 పింఛన్ ని, 4000 రూపాయలు చేసిందని, వికలాంగులకి 6000 పింఛన్, మరియు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడే వారికి 15000 రూపాయలు ఇస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ ఇప్పటికే ఇచ్చామని, రైతన్నలకు ఇప్పటికే అన్నదాత - సుఖీభవ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 2000 తో కలిపి 7000 రూపాయలు జమ చేసామని, మహిళలకు స్త్రీ - శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో రాష్ట్ర మంతటా ఉచిత ప్రయాణం చేస్తున్నారు అని మహిళ మణులకు ఆర్థికంగా చేయూతగా నిలబడుతుంది మన కూటమి ప్రభుత్వం అని యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు. తల్లికి వందనం ద్వారా రాష్ట్రములో ఉన్న మహిళా మణులు ఖాతాలో దాదాపుగా పదివేల కోట్లు వారి అకౌంట్లో జమ చేసి రాష్ట్రంలో పండగ వాతావరణం ని తీసుకుని వచ్చింది కూటమి ప్రభుత్వం అని ప్రతి ఒక్క మహిళ కూడా కూటమి పార్టీలకు అండగా నిలబడాలని యాగంటి మల్లికార్జున రావు మహిళా సోదరీమణులని కోరారు. 2014-2019 లో రాష్ట్రంలో ఉన్న క్రిస్టియన్స్ కొరకు క్రిస్మస్ తోఫా ఇవ్వడం జరిగింది అని అలాగే రాష్ట్రవ్యాప్తంగా 275 చర్చి మందిరాలు నిర్మించడం జరిగింది అని దళితుల పిల్లలు విదేశాలకు



వెళ్లి చదువుకోవడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్య పథకం ద్వారా విదేశాలకు పంపించి దళితల పిల్లలను ఉన్నతమైన శిఖరాలు చేరుకోవడం లో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని ,అలాగే దళితులు ఆత్మగౌరవం తో బ్రతకాలి అని వారికి ట్రాక్టర్లు, ఇన్నోవాలు,ఆటోలు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడింది. తెలుగుదేశం పార్టీ అని యాగంటి వెల్లడించారు. వచ్చే 20 సంవత్సరాలు కూటమి పార్టీలే అధికారంలో ఉంటాయని నీలి మీడియా, వైసీపీ సోషల్ మీడియా చేసే అసత్య ప్రచారాలను, ఫేక్ వార్తలను రాష్ట్ర ప్రజలు నమ్మి మోసపోవద్దని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ వైయస్సార్సిపి పార్టీ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి బహిష్కరించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అతి త్వరలో సూపర్ 6 పథకంలో భాగంగా చివరిది అయినా (18 సంవత్సరాలు) నిండిన మహిళలకు వారి అకౌంట్లో నెలకి రూ.1500లు జమ చేసేందుకు ఈ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఇలాంటి మంచి ప్రభుత్వానికి మనమంతా అండగా ఉండాలని, ఈ వైసీపీ నాయకులు చేసే, దుష్ప్ర ప్రచారాన్ని, ప్రజల నమ్మొద్దని, మనకు మంచి చేసే ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్‌కళ్యాణ్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి మనందరము మద్దతుగా ఉండాలని శ్యామరాజుపురం గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పులి హారి, బిజెపి నాయకులు వెలుదండి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ యాగంటి నరేష్, శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ తాటి రామారావు, బూత్ ఇంచార్జి బుజ్జి, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు డాన్ శీను, తిక్క కొండలు, దుబ్బాకల ప్రసాద్, బాదం బాయ్, దుర్గారావు, కొండలు, రమేష్, లచ్చయ, సీతయ్య, గౌరీ, నాగేశ్వరావు, పిన్నంశెట్టి కృష్ణ, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం కోసం....ప్రజల్లో అవగాహన కోసం సైకిల్ తొక్కిన సిఐ, ఎస్ఐ

## జిల్లా ఎస్పి ఆదేశాలతో ప్రతి ఆదివారం సైకిలింగ్





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

ప్రకాశం జిల్లా పొదిలి సి.ఐ టి.వెంకటేశ్వరరావు,ఎస్సై వి.వేమన సిబ్బందితో సైకిలింగ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ దగ్గర నుంచి పెద్ద బస్టాండ్ సెంటర్ వరకు సైకిలింగ్ చేసారు. శారీరక ధృడత్వం కోసం, కాలుష్యాన్ని నివారించడానికి జిల్లా ఎస్పి ఆదేశాలతో సైక్లింగ్ నిర్వహిస్తున్నట్లు సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇకపై ప్రతి ఆదివారం సిబ్బందితో సైక్లింగ్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు వారివారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సైక్లింగ్ చేయాలని , ఇందువల్ల శారీరక ధృడత్వమే గాక, పొల్యూషన్ నుంచి కూడా కొంత ఉపశమనం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కార్యాలయ సిబ్బంది, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు కృషి





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 24)

రైతుల సంక్షేమనకి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాయన స్వామి అన్నారు. చెరుకూరు సొసైటీకి పాలకవర్గం ఏర్పాటైన సందర్భంగా కమిటీని అభినందించేందుకు ఆదివారం స్వామి చెరుకూరు వచ్చారు. మంత్రికి గ్రామ నేతలు ఘనసాగుతున్న పలుకుతూ ర్యాలీగా వచ్చారు. చైర్మన్‌గా నియమితులైన వడ్డే మాల్యాద్రి, డైరెక్టర్లు కే మాల్యాద్రి, ఎం ఆదయ్యకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు మండల ప్రసాద్, మండల సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, బ్రహ్మయ్య, సింగయ్య, వెంకటేశ్వర్లు, దాసరి కృష్ణారావు, ఉన్నం శ్రీనివాసరావు, ఆరికట్ల సుబ్బానాయుడు, కుంకు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బండారు దేవదాసు అకాల మరణం బాధాకరం మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 24)



బండారు దేవదాసు అకాల మరణం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. సిఎస్‌పురం గ్రామం విఆర్ నగర్ కు చెందిన బండారు దేవదాసు నంద్యాల వద్ద రహదారి ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ఫోన్ లో దేవదాసు కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ తనను ఎప్పుడు కలిసినా ఎంతో ఆప్యాయంగా మాట్లాడేవాడిని గుర్తు చేసుకున్నారు. దేవదాసు మృతి పట్ల సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలిపారు.

# వినాయక ఉత్సవాలకు డీజే పర్మిషన్ లేదు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 24)

మార్కాపురం పట్టణంలోని స్థానిక నెహ్రూ బజార్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా కళ్యాణ మండపంలో మార్కాపురం సర్కిల్ పోలీసు వారి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ సందర్భంగా వీధుల్లో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాల వద్ద డీజేకి పర్మిషన్ లేదని , ఎవరైనా డీజే ఏర్పాటు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో మాత్రమే పండుగ జరుపుకోవాలని , విగ్రహాల వద్ద ఎక్కువ సౌండ్లతో ఆడియోలు పెట్టడం, మద్యం సేవించే ఇతరులను ఇబ్బందులు పెట్టే ప్రయత్నం ఎవరు చేసినా విగ్రహ కమిటీ వారూ బాధ్యులవుతారని, నిమజ్జనం సాయంత్రం 6 గంటల లోపు పూర్తి చేసుకోవాలని రాత్రి సమయాల్లో నిమజ్జనాన్ని పూర్తిగా నిలిపివేస్తున్నామని తెలిపారు. అవకాశం ఉన్నంతవరకు వీధుల్లో ఏర్పాటు చేసే విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు పెట్టడానికి విగ్రహ కమిటీ వాళ్ళు ప్రయత్నం చేయాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు, పట్టణ ఎస్ఐ సైదు బాబు, రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జీ కృష్ణారావు, మార్కాపురం పట్టణ విఘ్నేశ్వర సేవ సంఘం సభ్యులు, విగ్రహాల ఏర్పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ద బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్ నందు పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ ఆధ్వర్యంలో కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మాదిరెడ్డిపాలెం పిఏసిఎస్ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, ఏఎంసి డైరక్టర్ రోళ్ళ శ్రీను, బెల్లంకొండ శ్రీనివాసరావు, యాసీన్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి శ్రీకృష్ణుడి వేషధారణపై అభ్యంతరం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 24)




ప్రపంచానికి భగవద్గీతను అందించి మానవ జీవితానికి దిశ నిర్దేశం చేసిన మహానుభావుడు శ్రీకృష్ణుడి యొక్క అవతారాన్ని ఎన్టీ రామారావు పోలికలతో శ్రీకృష్ణుని విగ్రహాన్ని తయారు చేసి గుంటూరు జిల్లాలోని తక్కెళ్ళపాడు గ్రామంలో కొంతమంది అవగాహన లేకుండా, ఎంతోమంది వివిధ సంఘాల వారు రాజకీయులు వద్దని వారించినప్పటికీ ఏర్పాటు చేసిన మొండి మనుషులకు తగిన బుద్ధి చెప్పాలని, న్యాయవ్యవస్థను ఆశ్రయించి ఆ విగ్రహావిష్కరణలో పాల్గొన్న వారందరి పై కూడా చట్టపరంగా తగు చర్యలు తీసుకోవడానికి వివిధ యాదవ సంఘాలు బీసీ సంఘాలతో ఆదివారం ఉదయం చర్చించారు. మార్కాపురంలోని బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో విగ్రహ ఏర్పాటు మీద ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ సైనిక ఉద్యోగి చిన్నయ్య , గౌడ సంఘ రాష్ట్ర నాయకులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, రజక సంఘ నాయకులు సుబ్బు సూర్య బలిజ సంఘం నాయకులు ఆర్. పురుషోత్తం, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు వంకేశ్వరం శ్రీనివాస్, వడ్డెర సంఘం నాయకులు బాల, కాటంరాజు దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ రియల్, కమిటీ సభ్యులు నాగం వెంకటేష్ యాదవ్,విశ్రాంత పోలీస్ అధికారి మెట్ల చెంచయ్య యాదవ్, ఓబిన బోయిన లక్ష్మీనారాయణ బాల ఆంజనేయులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమణిగా పేరుగాంచిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అందరికీ ఆనందమేనని వారిని ఎల్లకాలం గుర్తు0చుకునేలా వారు వ్యయ ప్రయాసలకోర్చి ఎన్టీ రామారావు రూపును వారి గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. కానీ ఎన్టీ రామారావు విగ్రహానికి శ్రీకృష్ణుడి వేషధారణలో తయారు చేయడం మీదనే యావత్తు యాదవులకు హిందువులకు అభ్యంతరకరంగా ఉందని అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ విమర్శించారు. రాజ్యాంగంలో సూచించినట్టుగా ఎవరి మనోభావాలు దెబ్బతీయడానికి అవకాశం లేదని వారి వ్యక్తిగత జీవితాలకు సంబంధించి ఎలాంటి పనులకు పాల్పడిన అవి ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని ఆ గ్రామస్తులు గమనించవలసిందిగా కోరుతున్నామన్నారు. 2023 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం పట్టణంలో కూడా ఇదేవిధంగా ఎన్టీ రామారావు గారి విగ్రహావిష్కరణ పేరు మీద కృష్ణుడి రూపంతో తయారు చేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని యాదవ సంఘాలు బహుజన సంఘాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి హిందువులందరూ కూడా ఇది సత్సంప్రదాయం కాదని హితవు పలికినప్పటికీ ఆ విగ్రహ ఏర్పాటు కమిటీ వారు పెడచెవిన పెట్టడంతో కొందరు తెలంగాణ హైకోర్టులో మూడు రిట్పిటిషన్లు దాఖలు చేయడం జరిగింది. అనంతరం నిర్వాహకులకు పొందిన ఆదేశాల ప్రకారంగా ఆ కృష్ణుడి బొమ్మలో ఉన్నటువంటి ఎన్.టి.రామారావు ముఖకవళికలను లేకుండా చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహ ఏర్పాటు చేస్తున్నటువంటి వారు దాతల సహకారం తీసుకొని ఎంతో కష్టపడి విగ్రహాలు ఏర్పాటు చేస్తూ ఇలాంటి వివాదాలకు అవకాశం ఇవ్వకూడదని ఇతరుల మనోభావాలు దెబ్బతీయడం అనేది చట్ట విరుద్ధమని పి ఎల్ పి యాదవ తెలియజేశారు. భారత రాజ్యాంగంలో పౌరులందరికీ సమాన హక్కులు ఇవ్వడంతో పాటు ఏ ఒక్క పౌరుడు ఇతరుల యొక్క స్వేచ్ఛను హరించే విధంగా లేదా ఇతరుల యొక్క మనసులకు కష్టం కలిగి విధంగా వ్యవహరించకూడదని ఉన్న విషయాన్ని ఆ గ్రామస్తులు తెలుసుకోవాలని మనవి చేసారు. 23వ తేదీ రాత్రి ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే తాను వీలునంతవరకు ఆ కార్యక్రమము జరగకుండా ఆఫ్ చేస్తానని విగ్రహావిష్కరణకు తాను కూడా వెళ్ళనని వివిధ యాదవ సంఘం వారికి హిందూ సంఘాల వారికి హామీ ఇచ్చిన మేరకు ప్రత్యేక ఆహ్వానితులు ఎవరు కూడా ఆ కార్యక్రమానికి వెళ్లకుండా ఆగిపోయారు కానీ గ్రామస్తులు మొండి పట్టుదలకు వెళ్లి కొంతమంది వ్యక్తులు కలుసుకొని విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించి వీడియోలను ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగింది. యావత్తు ప్రపంచంలోని హిందువులందరికీ మానసిక శోభ కలిగించడం తప్పు అని చెప్పి ముందుగా స్పందించినటువంటి యాదవ సంఘాల వారు ఆ గ్రామస్తులకు ఆ ప్రాంతవారికి ఎంత నచ్చజెప్పినా తప్పుడు గర్వపు ఆలోచనలతో కొందరు అగ్రవర్ణ దురహంకారంతో ఈరోజు ఆ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి తీవ్రంగా ఖండిస్తూ త్వరలో గౌరవ హైకోర్టు ఆంధ్ర ప్రదేశ్ లో రెటిపిడిషన్ దాఖలు చేసి తగు న్యాయం పొందేందుకు ముందుకు వెళ్తామని రాష్ట్రంలోని వివిధ యాదవ సంఘాల ప్రముఖులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని పి ఎల్ పి యాదవ్ తెలిపారు.

# డిజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వినాయకస్వామి పర్యావరణ ప్రతిమల పోటీలు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

నగరంలోని రవి ప్రియా మాల్ నందు డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం భళా గణేష్ పేరుతో వినాయకస్వామి పర్యావరణ ప్రతిమల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, నాగ సత్యలతలు ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కంది రవిశంకర్, టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మున్సిపల్ కార్మికులకు అన్నదానం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)



మున్సిపల్ కార్యాలయ సమీపంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, నాయకులు దోర్నాల అంజిరెడ్డి, పాశం నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను ఆధ్వర్యంలో కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి కార్మికులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాదిరెడ్డిపాలెం పిఏసిఎస్ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, ఏఎంసి డైరక్టర్ రోళ్ళ శ్రీను, బెల్లంకొండ శ్రీనివాసరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్మయ శ్రీగిరి బాలవిహార్ రెండవ వారం విజయవంతం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

శ్రీగిరిలోని చిన్మయ మిషన్ మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సహకారంతో ప్రారంభించిన చిన్మయ శ్రీగిరి బాలవిహార్ కార్యక్రమం రెండవ వారం కూడా ఘన విజయం సాధించింది. ఈ వారాంతపు కార్యక్రమం పిల్లలకు ఆధ్యాత్మిక విద్యతో పాటు వినోదాన్ని పంచుతోంది. ఈ వారం సెషన్‌లో పిల్లలు ఆసక్తికరమైన కార్యకలాపాల్లో పాల్గొన్నారు. యోగా సెషన్‌లు, కళా కార్యక్రమాలు, సమూహ అభ్యాసాల్లో చురుకుగా పాల్గొంటూ, విలువైన జీవిత పాఠాలను నేర్చుకున్నారు. అధిక సంఖ్యలో వచ్చిన దరఖాస్తుదారులు ఈ కార్యక్రమం యొక్క విజయాన్ని, మరియు సనాతన ధర్మం పట్ల సమాజంలో ఉన్న ఉత్సాహాన్ని తెలియజేస్తున్నాయి. అదనపు ఎస్పీ కె నాగేశ్వరరావు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులు, నిర్వాహకులను అభినందించారు.

పిల్లలు రామాయణంలోని పాత్రలను చిత్రాలుగా గీసి తమ సృజనాత్మకతను, మరియు ఇతిహాసంపై తమకున్న అవగాహనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి, పిల్లల నైతిక విలువలను, మరియు మొత్తం శ్రేయస్సును పెంపొందించే లక్ష్యంతో సాగుతోంది. "పిల్లలకు ఉచిత ఆధ్యాత్మిక తరగతులు" అని తెలుపుతూ ఉన్న ఒక ప్రముఖ బ్యానర్, ఈ భాగస్వామ్యాన్ని తెలియజేసింది. ఇది యువ మనస్సులలో బలమైన విలువలను, మరియు సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడింది. బాధ్యతాయుతమైన, సద్గుణ సంపన్నులైన పౌరులుగా ఎదగడానికి పిల్లలకు సహాయపడాలనే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా బాలవిహార్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. శ్రీగిరిలో దీని రెండవ వారం విజయం, భవిష్యత్ తరాలను పోషించడంలో సమాజం యొక్క నిబద్ధతకు నిదర్శనం.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మునిగిపోయింది అమరావతి కాదు వైసీపీ పార్టీ

## ఉనికి కోసమే వైసీపీ నేతలు ఫేక్ మీడియాలో ఫేక్ ప్రచారం

## రాజధాని పై దుష్ప్రచారం సిగ్గుచేటు

## ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీసెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే కొంతమంది వైసీపీ నాయకులు, పేటీఎం బ్యాచ్ పని కట్టుకొని రాష్ట్ర పరువును దిగజారుస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ అన్నారు. ఆదివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ రాజధాని మునిగిపోయింది అంటూ నీలి మీడియా, కూలి మీడియాలో దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఎక్కడో పొలాల్లో చేరిన నీటిని ఫోటోలు తీసి అమరావతి మునిగిందని రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు పల్లపు ప్రాంతాల్లో నీళ్ల నిలబడటం సహజం, అయినా ఐకానిక్ భవనాల కోసం తీసిన పునాది గుంతల్లో నీరు నిలబడితే దానికే అమరావతి మునిగిపోయిందని, ముంపు ప్రాంతమని ఫేక్ మీడియాలో ఫేక్ ప్రచారం చేయటం సమంజసమా? ముంబాయి, హైదరాబాద్ మహానగరాల్లో కొద్దిపాటి వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమవుతుంది అలాంటి రాజధానుల పై ఎవరు ఏమి రాయటం లేదు కానీ ఇక్కడ రాజధాని అమరావతి అభివృద్ధి చెందడం వాళ్లకి ఇష్టం లేదు. అందుకే ఇక్కడ జగన్ తన రాజకీయ ప్రయోజనాల కోసం తన ఉనికిని కాపాడుకోవటం కోసం తన మీడియా వ్యవస్థను అడ్డుపెట్టుకొని అమరావతి పై పదే పదే విషం చిమ్ముతున్నారన్నారు. అలానే సోషల్ మీడియాలో కూడా పేటీఎం బ్యాచ్ కొంత మంది అమరావతి పై విషం చిమ్ముతున్నారని తెలిపారు. అలానే ప్రజలను తప్పుదోవ పట్టించే నీలి మీడియా, కూలి మీడియా, పేటియం బ్యాచ్ పైన ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. లేదంటే ప్రజల్లో అభద్రత భావం ఏర్పడుతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఇక నైనా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, లేదంటే గతంలో ప్రజలు ప్రతిపక్ష హోదా లేకుండా 11 సీట్లకి పరిమితం చేశారన్నారు. ఈ సారి ఎన్నికల్లో 1 సీటుకి మాత్రమే ప్రజలు పరిమితం చేస్తారని ఈ సందర్భంగా రసూల్ మహమ్మద్ చెప్పుకొచ్చారు.

# ఓట్ల దొంగతనం పై ఒంగోలులో నేడే కాంగ్రెస్ ర్యాలీ

**- ఓట్లు దొంగ... సీట్ల దొంగ గద్దె దిగు - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

ఎన్నికల కమిషన్ బిజెపితో కుమ్మక్కై ఓట్ల దొంగతనానికి పాల్పడు తున్నందుకు నిరసనగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ రాష్ట్రంలో ఓటు అధికార యాత్ర కు మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శన ల్లో భాగంగా ఒంగోలులో నేడు పెద్ద ఎత్తున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేసున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు పొదిలిలో విలేకరులతో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ బిజెపితో కలిసి ఒక బీహార్ రాష్ట్రంలోనే 65 లక్షల పైగా ఓట్లను తొలగించింద ని, అలాగే దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని ఆయన అన్నారు, ఒక్కొక్క పార్లమెంట్ స్థానంలో లక్ష ఓట్లకు పైగా పోలింగ్ అనంతరం డిజిటల్ ఓటర్ లిస్టులో చేరుస్తున్నారని ఒక్కొక్క అసెంబ్లీకి 25,000 వేలకు పైగా ఓట్లను చేర్చి బిజెపి గెలుపుకు దోహద పడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాహుల్ గాంధీ వెలికి తీసిన ఈ అతిపెద్ద ఓట్ల కుంభకోణంపై ఎలక్షన్ కమిషన్ సమాధానం చెప్పలేక డొంక తిరుగుడుగా మాట్లాడుతుందని , చివరకు సుప్రీం కోర్ట్ మొట్టికాయలు వేసిన ఏం చెప్పలేని స్థితిలో ఉందని, అలాగే రాజ్యాంగ సవరణ 130 ద్వారా మూడు బిల్లులను పార్లమెంట్లో ప్రవేశపెట్టి 30 రోజులు జైలు జీవితం గడిపిన వారిని ముఖ్యమంత్రి ,ప్రధానమంత్రి , పదవుల నుండి తొలగించే విధంగా చట్టం తేవడం దుర్మార్గమైన చర్య అని ప్రతిపక్ష ఓట్లను దొంగలించ డంతోపాటు, వారి సీట్లు కూడా దొంగలించేందుకు బిజెపి, మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ ఓట్లు దొంగ, సీట్లు దొంగ గద్దె దిగాలని డిమాండ్ చేస్తుందని అలాగే దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు మోడీ తన ప్రధానమంత్రి పదవి నుంచి తప్పుకోవాలని, ఎలక్షన్ కమిషన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆయన అని చెప్పారు. ఓట్ల దొంగ మోడీ దిగిపొమ్మని ఈ నెల 25వ తేదీ సోమవారం సాయంత్రం 3 గంటలకు ఒంగోలు మిరియాల పాలెం సెంటర్ లోగల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ట్రంక్ రోడ్ మీదగా బాపూజీ కాంప్లెక్స్ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహ వరకు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సైదా తెలిపారు, ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఏఎంసి ఛైర్మన్ ఇమాంసా ఆధ్వర్యంలో ఘనంగా కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)**

పొదిలి పట్టణంలో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విశ్వనాథపురంలో పొదిలి వ్యవసాయ మార్కెట్ కమీటీ ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్‌ను స్వయంగా పార్టీ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాదిరెడ్డిపాలెం పిఏసిఎస్ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, దోర్నాల అంజిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, ఏఎంసి డైరక్టర్ రోళ్ళ శ్రీను, బెల్లంకొండ శ్రీనివాసరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.














# అట్టహాసంగా కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## ఆకట్టుకున్న 25 అడుగుల కటౌట్

## కాలేషా ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదానం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)**

మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువ నాయకుడు కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు పొదిలిలో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా యువ నాయకుడు షేక్ కాలేషా తన అభిమానాన్ని చాటుకున్నారు. పొదిలి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 25 అడుగుల భారీ కటౌట్‌ను పొదిలి బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలేషా 15 అడుగుల బంతిపూలమాల వేశారు. అనంతరం 25 కిలోల భారీ కేక్‌ను నాయకుల మధ్య కట్ చేసి అందరికీ స్వయంగా అందజేశారు. అనంతరం ప్రజల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అందరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మాదిరెడ్డిపాలెం పిఏసిఎస్ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), దోర్నాల అంజిరెడ్డి, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, ఏఎంసి డైరక్టర్ రోళ్ళ శ్రీను, ఖాదర్, జిందేషా, రఫి, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఉచిత పరికరాలు





**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 24)**

ప్రకాశం జిల్లా సమగ్ర శిక్ష ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఉచిత పరికరాల నిర్ధారణ శిబిరం కొండపి ప్రభుత్వ జూనియర్ హైస్కూల్లో జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ నాగేంద్ర నాయక్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ క్యాంపులో చెవి, ముక్కు, కంటి చూపు, బుద్ధి మన్యం, ఆర్థోపెడిక్ లోపం గల 18 సంవత్సరం లోపు పిల్లలకు ఉచిత పరికరాలు అందిస్తారు స్క్రీనింగ్ తోపాటు ఉచిత పరికరాలకు అభ్యర్థన స్వీకరిస్తారు.

# కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు అందజేత



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)**

తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కందుల విఘ్నేష్ రెడ్డికి రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ మాట్లాడుతూ కందుల విఘ్నేష్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ యువ నాయకులుగా ఉన్నందున ఇంకా పై స్థాయికి రావాలని, ఆ కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని కోరుకుంటున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మాదిరెడ్డిపాలెం పిఏసిఎస్ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, దోర్నాల అంజిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, ఏఎంసి డైరక్టర్ రోళ్ళ శ్రీను, బెల్లంకొండ శ్రీనివాసరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుద్దేటివారి వీధిలో జ్యోతి మల్లిఖార్జున ఆధ్వర్యంలో కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)**

పట్టణంలోని గుద్దేటివారి వీధిలో మాజీ వార్డు మెంబర్లు జ్యోతి మల్లిఖార్జున ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువ నేత కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కేక్ కట్ చేసి అభిమానులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు షేక్ కాలేషా, మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.